TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

**"టిఆర్‌సి–చర్చ–127**

హైదరాబాద్, 21.06.2014:

**తెలంగాణ రిసోర్స్ సెంటర్** ఆధ్వర్యంలో శనివారం 'చంద్రం' భవన్‌లో **"తెలంగాణలో విద్యుత్ సవాల్–ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుత్ కొనుగోలు అగ్రిమెంట్"** అనే అంశంపై 127 వ చర్చా కార్యక్రమం జరిగింది. ఈ చర్చలో ఇంజనీర్ ఎన్. శివాజి, ప్రెసిడెనతఇ తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ (టిఇఇఎ), ఇంజనీర్ పి. మోహన్ రెడ్డి, డివిజనల్ ఇంజనీర్, సౌతర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ స్టేట్, ఇంజనీర్ నీలం జానయ్య, డివిజనల్ ఇంజనీర్, సౌతర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ స్టేట్, ప్రొ॥ అన్వర్ పటేల్, శ్రీ చిక్కుడు ప్రభాకర్.....వక్తలుగా పాల్గొన్నారు.

భారతదేశ కేంద్ర కేబినెట్ మరియు రపభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ యాక్ట్–2014 ప్రకారం అన్ని రంగాలలో ప్రకారం విద్యుత్ అంశాలకు సంబంధించి ఇచ్చిన అంశాలకు వ్యతిరేకంగా ఈరోజు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను రద్దు చేయుటకు పూనుకుంది. ఈ 60 సం॥ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణను ఎవరైతే విధ్వంశం చేశారో, వివక్షకు గురి చేశారో అవే శక్తులు ఈరోజు తెలంగాణను ఎడారి చెయ్యాలనే కుట్ర చేస్తున్నాయి. ప్రభుత్వ అధీనంలో విద్యుత్ ఉత్పత్తిని ప్రైవేటు సంస్థల చేతిలో పెట్టి తెలంగాణ రైతుల ఆత్మహత్యలకు కారణమైన చంద్రబాబు నాయుడు తెలంగాణ నాకు ఓ కన్ను అంటూనే దాన్ని నాశనం చేసే కుట్ర చేయడం సీమాంధ్రుల కుటిల బుద్ధికి నిదర్శనం. తెలంగాణ వనరులు(బొగ్గు, నీరు) వాడడం, విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌లను సీమాంధ్రలో నిర్మించడం జరిగింది. ఈ మొత్తం కార్యక్రమంలో జరిగిన అక్రమాలను, అన్యాయాలను వెలికి తీయాలి. లోటు విద్యుత్‌ను మనం పూడ్చుకోవాలి. వెనుకనుంచి గోతులు తీస్తూ తెలుగు వారంతా ఒక కుటుంబం, తెలంగాణ వాళ్ళకు మేం అండగా ఉంటాం అంటూ ఇలాంటు కుట్రలు చేయడం ఎంత దుర్మార్గమో ఆలోచించాలి.

హైద్రాబాద్ ఐటిఐఆర్ ప్రాజెక్టు రానుంది. దానికి కూడా విద్యుత్ కావాల్సి ఉంది. వర్షాలు లేవు. రైతులకు విద్యుత్ కావాల్సి ఉంది. ఇప్పటకే ఉన్న పరిశ్రమలకు విద్యుత్ కావాల్సి ఉందిఈ వీటిని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్‌ను మనం పునర్నిర్మించుకోవాలి. ఒప్పందాలు రద్దయినా మనం పెద్దగా బాధపడాల్సిన అవసరం లేదు కానీ వెనువెంటనే కొంత సమస్య వచ్చే అవకాశం ఉంది. ఒక రూపాయికి యూనిట్ ఇచ్చే సీలేర్ పవర్ ప్లాంట్‌ను మోడీ ప్రభుత్వం చంద్రబాబు చొరవతో తెచ్చిన ఆర్డినెన్స్ ద్వారా తెలంగాణ కోల్పోయింది. మరోవైపు పోలవరం ప్రాజెక్టు ద్వారా వచ్చే విద్యుత్‌ను కుడా సీమాంధ్రకు కేటాయిమచడం మరో దుర్మార్గం. వెంటనే పోలవరంను రద్దు చేయాలి. ఆర్డినెన్స్‌ను రద్దు చెయ్యాలి. తెలంఘాణ వనరులు తెలంగాణకే దక్కేలా చూడాలి.తెలంగాణలో ఉత్పత్తి అయ్యే రామగుమడం ప్లాంట్ విద్యుత్ యూనిట్‌కు 2 రూ. లు కేటాయిస్తూ సీమాంధ్ర పవర్ ప్లాంట్‌లో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌కు యూనిట్‌కు 7 రూ॥లు కేటాయించి ఇప్పటివరకూ తెలంగానను మోసం చేశారు. 9 సం॥ల చంద్రబాబు పాలనలో ఎపి జెన్‌కో తరపున ఒక ప్లాంట్ కూడా నిర్మాణం చేయలేదు. కానీ ప్రైవేటు వ్యక్తులకు విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసే పరిస్థితి కల్పించి ఈరోజు తెలంగాణలో విద్యుత్ సంక్షోభం ఏర్పడడానికి కారణమైనాడు. తెలంగాణలోని వ్యవసాయ రంగం పూర్తిగా విద్యుత్‌పై ఆధారపడి ఉన్నది కాబట్టి తద్వారా పిపిఎ లను తొలగిస్తే రైతుల ఆత్మహత్యలు పెరిగే అవకాశం ఉన్నది. తెలంగాణలో అదనపు విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని, సోలార్ పంప్ సెట్లను రైతులకు అందించాలని వక్తలు పేర్కొన్నారు.

TRC
TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

సదస్సు తీర్మానాలు:

1. జివొఎంఎస్ నంబరు 20, మే,2014 ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కేటాయించిన విద్యుత్ వినియోగానికి భిన్నంగా ఏపిఎస్‌ఎల్‌డిసి గత కొద్ది రోజులుగా ఎక్కువ విద్యుత్‌ను గ్రేడ్ నుంచి డౌన్ చేయడంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలి.

2. ఎపి రి ఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం ప్రస్తుతం అమలులో ఉన్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను ఖచ్చితంగా అమలు చేయాలి. వాటిని పరిశీలించే హక్కు కేంద్రానిదే. కనుక కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించాలి.

3. ప్రస్తుత పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని కేంద్ర ప్రభుత్వం యొక్క అన్ అలకేటెడ్ విద్యుత్‌ను వెంటనే కొంత తెలంగాణ రాష్ట్రానికి అలకేట్ చేయాలి.

4. కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్ణయించబోయే నాలుగువేల మెగావాట్ల ఎన్‌టిపిసి ప్లాంట్‌ను వీలయినంత త్వరగా చేపట్టాలి.

5. ఇంతకు ముందే డిపిఆర్ (డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్స్) తయారుగా ఉండి ఫైనల్ లింకేజస్ కావలసిన, అన్ని రకాల వనరులు (గ్యాస్, కోల్) ను కేద్రం స్పందించి తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలి.

6. నాన్ కన్వెన్షనల్ ఎనర్జీ ఎంకరేజ్‌మెంట్ ద్వారా సోలార్ పవర్ పాలసీని డిజైన్ చేసి అతి త్వరలో వీటిని ప్రారంభించేందుకు వీలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

7. అన్ని రకాల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను కేవలం తెలంగాణ జనరేషన్ కంపెనీల ద్వారానే చేపట్టాలి. ఇది ఇప్పటికే ప్రభుత్వం పాలసీగా తెలిపింది. కనుక ఆ పాలసీని ఖచ్చితంగా అమలు చేయాలి.

8. గత ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను ముఖ్యంగా ప్రైవేటు విద్యుత్ ప్లాంట్లను, కొనుగోలు ఒప్పందాలు, వాటిపై చెల్లింపులు, వీటన్నింటిపై పాత యాజమాన్యంపై సమగ్ర విచారణ జరిపి అవకతవకలన్నింటినీ క్రోడీకరిస్తూ అవసరమైతే క్రిమినల్ చర్యలైనా తిసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. వీటన్నింటిపై ప్రస్తుత ప్రభుత్వం ఒక శ్వేత పత్రం విడుదల చేయాలి.

9. విద్యుత్ సంస్థలను ప్రక్షాళన చేసి, సంస్థలు పనిచేసే సీనియర్ ఇంజనీర్లనే డైరెక్టర్, ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్లగా నియమించడంలో మన కర్తవ్యం ఎక్కువగా ఉంటుంది. కనుక ఇన్‌ఫామ్ పేరుమీద ప్రైవేటైజేషన్‌ను కాదని ప్రభుత్వ సంస్థలను ప్రోత్సహించాలి.

10. హుస్సేన్ సాగర్ ధర్మల్ పవర్ స్టేషన్ భూమిని స్వాధీన పరచుకుని, ఇక్కడ నిర్మించిన ఎన్‌టిఆర్ సమాధి, ఐమాక్స్ థియేటర్లను ప్రభుత్వం వెంటనే తిరిగి చేజిక్కించుకోవాలి.

11. సెక్రటేరియట్ ఎక్స్‌పెన్షన్ పేరుమీద మింట్ కాంపౌండ్‌లో ఉన్న అన్ని హెరిటేజ్ బిల్డింగులను కూల్చకుండా వీటన్నింటిమీదా తెలంగాణ విద్యుత్ సంస్థలకే సర్వాధికారాలు చెందాలి.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఛైర్మన్ ఎం. వేదకుమార్, యు.సాంబశివరావు, పిట్టల శ్రీశైలం, ఎర్రమళ్ళ రాములు, మాలిక్, వంశీధర్, హరిరాఘవన్, మధుసూదన్, సతీష్, చంద్రశేఖర్, బి.వెంకటేష్, సంపత్ కుమార్, లక్ష్మీ నారాయణ, బాల్‌రెడ్డి మొ॥ వారు పాల్గొన్నారు

**బోనకుర్తి సోమేశ్వర్**

**టిఆర్‌సి**